ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

# ఆచార్య కొలుకూరి ఇనాక్ దళిత కథాసాహిత్యం - మానవ సంబంధాలు

డా॥ బి. జ్యోతి

తెలుగు అధ్యాపకురాలు,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల,మదనపల్లి,అన్నమయ్య జిల్లా

Received: 03/01/2026
Article Accepted: 24/01/2026
Published Online: 26/01/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.1.217

**సారాంశం**

ఆచార్య కొలకలూరి ఇనాక్ తెలుగు దళిత సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన ప్రముఖ రచయిత. ఆయన కథలు దళితుల జీవన వాస్తవాలను మాత్రమే కాకుండా మానవ సంబంధాల విలువను, సామాజిక న్యాయాన్ని, సమానత్వ భావనను అత్యంత సహజంగా ప్రతిబింబిస్తాయి. ఈ పరిశోధనా వ్యాసంలో **'జబ్బు', 'రెండు కన్నీటిబొట్లు', 'బిచ్చం'** వంటి కథలను ఆధారంగా చేసుకొని స్నేహం, దాంపత్య బంధం, మాతృత్వం, కరుణ, త్యాగం, పరస్పర సహకారం వంటి మానవ సంబంధాల వైవిధ్యాన్ని విశ్లేషించబడింది. కుల వివక్ష, పేదరికం, లింగ అసమానత, సామాజిక అన్యాయం వంటి అంశాలు మానవ సంబంధాలపై చూపే ప్రభావాన్ని రచయిత ఎలా ఆవిష్కరించారో ఈ వ్యాసం పరిశీలిస్తుంది. ఇనాక్ కథలు దళిత జీవిత వేదనను మాత్రమే కాకుండా మానవతా విలువలను, సామాజిక బాధ్యతను, నైతిక చైతన్యాన్ని పెంపొందించే శక్తివంతమైన సాహిత్యంగా నిలుస్తాయని ఈ అధ్యయనం నిర్ధారిస్తుంది.

**ముఖ్య పదాలు:** ఆచార్య కొలకలూరి ఇనాక్, దళిత కథాసాహిత్యం, మానవ సంబంధాలు, సామాజిక న్యాయం, మానవతా విలువలు

తెలుగు రచయితల్లో కొలుకూరి ఇనాక్ గారిది ప్రత్యేకస్థానం ఉంది. ఆయన తన రచనా వ్యాసాంగం ద్వారా సామాన్య ప్రజల్ని కూడా ఆకట్టుకోన్న రచయిత. ఈయన కథలు సామాన్య ప్రజల్ని కూడా ఆకట్టుకునే విధంగా ఉంటుంది. సృజనాత్మక రచయితగానే కాకుండా పరిశోధన ద్వారా కూడా ఆయన సామాన్య ప్రజల సమస్యలు తెలిసిన వ్యక్తిగా రచనలు సాగించారు.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

కొలుకులూరి ఇనాక్ 1939 సంవత్సరం జూలై 1వ తేదీన గుంటూరు జిల్లా తాలూకా వేజండ్ల గ్రామంలో జన్మించారు. వీరి తల్లి వీరమ్మ, తండ్రి రామయ్య ఇనాక్ తొమ్మిదో తరగతి చదివేటప్పుడే తండ్రి మరణించారు. తన తల్లి వీరమ్మ ముగ్గురి పిల్లల్ని పోషించింది. తల్లి వీరమ్మ 1991 సం॥లో మరణించారు. ఇనాక్ 1944-48 మధ్య వేజండ్లలో ప్రాథమిక విద్యను అభ్యసించారు. గుంటూరులోని యు.ఎల్.పి.ఎం. ఉన్నత పాఠశాలలో విద్యను పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ విద్యను ఆంధ్ర క్రైస్తవ కళాశాల గుంటూరులో చదివారు. బి.ఏ. ఆనర్యను విశ్వకళాపరిషత్తు విశాఖపట్టణంలో చదివారు. చదువు పూర్తికాగానే గుంటూరు ఎ.సి. కళాశాలలో ఇనాక్ లెక్చరర్‌గా చేరారు.

ఇనాక్ గారి కథా సాహిత్య గమనిస్తే మనకు ప్రధానంగా దళిత స్త్రీలు తమ జీవితాలను ఆవిష్కరిస్తూ కనిపిస్తారు. ఊరబావి, ఆకలి, అస్పృశ్యగంగా, సూర్యుడు, తలెత్తాడు, కాకీ, కులవృత్తి, రెండు కన్నీటిబొట్లు, ప్రేమస్పర్శ వంటి ఉత్తమ కథానికలలో దళిత జీవిత వాస్తవికతను, మానవ సంబంధాలను అందులోని దళిత రాజకీయ తాత్వికతను ఆవిష్కరించారు.

**జబ్బు:** సత్యనారాయణ, కోటిలింగం ఇద్దరు చదువుకున్న రోజుల నుండి మంచి స్నేహితులు ఉద్యోగరీత్యా ఎవరి దారి వారు పోవాల్సివచ్చింది. కొంత కాలానికి సత్యనారాయణకు జబ్బు చేసింది. జబ్బు చేసిన విషయాన్ని సత్యం భార్య తులసమ్మ కోటిలింగంకు ఉత్తరం పంపింది. ఉత్తరం చదివి కోటిలింగం ఏడుస్తున్నాడు. ఉత్తరం చదువుతున్నంతసేపూ ఏడ్చాడు. మళ్ళీ చదివి మళ్ళీ ఏడ్చాడు. చదువుతూ ఏడ్వడం, ఏడవటానికి చదవటం అతడికి కాళ్ళూ చేతులు ఆడటంలేదు. కోటి, సత్యంకు ఎటువంటి దిగులు లేదు. డబ్బు ఇబ్బందులు లేవు. కలుపుగోలు మనిషి మంచి మిత్రుడు ఎవరితోను తగదాపడడు, గొడవల్లో తలదూర్చడు మిత్రులు కబుర్లు కాఫీలు, సరదాలు తప్ప వేరే ఆలోచనలు ఉండవు. కులం, గోత్రం, మతం మంచిమర్యాద, ఆచార వ్యవహారాలు, ఆహార విహారాలు ఎన్ని ఉన్న అందరితో కలిసిమెలిసి ఉండే మనిషి. ఏ గొడవలు ఉండవు. తనకు ఇష్టమైతే ఏదైనా చేస్తాడు. కష్టమైతే మానేస్తాడు. సంఘజీవితంలో అందరితో కలిసి ఉండక తప్పదు కదా! తన ఇష్టం ఇంకొకరికి అనిష్టం కావచ్చు. ఇష్టం ` అనిష్టం, కష్టం కలిగినందువల్ల మనీ వస్తుందా? రాకపోవచ్చు. బంధువులు, ఆత్మీయులు మిత్రుల మధ్య ఈ కష్టం అనర్థంగా

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

మారి ఉండవచ్చు. కోటిలింగం హాస్పిటల్ దగ్గరకు వచ్చి మిత్రుణ్ణి చూసి కళ్ళు తుడుచుకొన్నాడు. కోటిని చూడగానే సత్యం కళ్ళు మెరిశాయి. మెరుపులైన సత్యం కళ్ళు మబ్బులు కమ్మి చెమ్మగిల్లాయి.

సత్యంకి జబ్బు చేసిన విషయం కోటి తెలుసుకొని సత్యం దగ్గర వచ్చినప్పుడు వారి ప్రేమ అప్యాయతలు అనుబంధాలు కనబడతాయి. ప్రస్తుత సమాజంలో తప్పించుకు వెళ్ళిపోదాం! అనే ప్రస్తుత నేటి సమాజానికి చాలా వ్యత్యాసం వుందని ఈ కథ ద్వారా గ్రహించవచ్చు. సత్యనారాయణ జబ్బు కలిగి వున్నప్పుడు కోటిలింగం రావడంతో సత్యనారాయణలో స్నేహితునిపై ఉన్న ప్రేమ, అప్యాయతతో అతని కళ్ళలో ఆనందం గమనించవచ్చు. మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలిసిన కోటిలింగం కళ్ళలో ఆ బాధను గమనించవచ్చు. నాటికి నేటికి మనుషుల మధ్య చాలా వ్యత్యాసాలు వున్నాయి అని గ్రహించవచ్చు.

**రెండు కన్నీటిబొట్లు:**

మాతమ్మ, ముతమ్మ భర్త రాముడు. మాత్తమ్మకు ఇద్దరు పిల్లలు మాత్తమ్మ ఎప్పుడూ ఇద్దరి పిల్లలను చూసుకుంటూ ఉండిపోయేది. అలా ఉండగా అత్తా మామ, తల్లిదండ్రులు మాత్తమ్మకు భర్త మీద ద్యాస తగ్గిపోయిందని మందలించారు. మాత్తమ్మ ఎప్పుడూ పిల్లలే సర్వస్వం అన్నట్లుగా ఉండేది. మాత్తమ్మ ఇద్దరి పిల్లలను వదిలివుండేది కాదు. పొలం పనికి పోయిన పిల్లల్ని వెంట పెట్టుకొనిపోయేది. ఎండలో వాళ్ళు మాడిన ఆమెకిష్టమే గానీ, వాళ్ళు తనతో, తన వెంట, తన చుట్టూ ఉండాలని విపరీతంగా ఇష్టం. రాముడు మాత్తమ్మను ఇది సచ్చినా ఆళ్ళగొడవ సావదు అనుకొన్నాడు. మాత్తమ్మ రాముడు భోగం పిల్లకు కన్నెరికం పెట్టాడని ఆ అమ్మాయికి రాముడే భర్తని తెలిసి బాధపడింది. రాముడుతో గొడవపడింది. రాముడు నీకు చెతనైంది చేసుకో అన్నాడు. మాత్తమ్మ భోగం పిల్లని వదిలేయ్ అని రాముడుని వేడుకుంటుంది. రాముడు వినడు. ఇద్దరు గొడవపడతారు. మాత్తమ్మ ఇద్దరు పిల్లల్ని తీసుకొని బావి దగ్గరకు వెళ్ళుతుంది. పిల్లల్ని ఇద్దరిని బావిలోకి వదిలేస్తుంది. రాముడు ఆ శబ్దం విని చూడగా ఇద్దరు పిల్లల్ని అప్పటికే బావిలో పడివేసింది మాత్తమ్మ. రాముడు యేంజెత్తన్నావు అని అన్నాడు సత్తన్నా అంది. మాత్తమ్మను ఇంటికి తీసుకొని వచ్చిసద్ది చెప్పాడు.

మాత్తమ్మ హత్యలు చేసినట్టు కోర్టులో అంగీకరించాలి. ఆ హత్యలు వెనుక ఉన్న ఆర్థిక దారిద్య్ర కారణాలను భగ్నమైన ప్రేమ పెంచుకున్న విశ్వాసం, గతి తప్పటానికి కారణాలను చంపాలి. కాని హత్య

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

చేసిన మనిషిని కాదని తీర్పు ఇచ్చింది. దాంపత్యంలో స్త్రీకి ఉన్న ఆబద్రతా భావం అరక్షణ భారం తొలిగించకుండా మాత్తమ్మను తొలిగించటం న్యాయం కాదని మమకారానికి భర్త ప్రేమకు మధ్య సంఘర్షణలో స్త్రీ పురుష సంబంధాలలో గొడవలు తలెత్తున్నంతకాలం వ్యక్తిత్వానికి, మానసిక అస్వర్థతకు మధ్య సంఘర్షణ సాగించే సాంఘిక దురన్యాయం దొర్లుతున్నంత కాలం, పురుషుడికి ఉన్న స్వేచ్ఛా, స్త్రీకి లేని స్వేచ్ఛ నీతిగా చెలమణి అవుతున్నంత కాలం మాత్తమ్మ నేరం నేరం కాదు అని తీర్పు ఇవ్వడం జరిగింది. మాత్తమ్మ మానసిక పరిస్థితి కుదుట పడిన తరువాత పిల్లోళ్ళు బిలుత్తన్నారయ్య అంటూ మాత్తమ్మ కూడ బావిలో ముందుకు చూచింది. భర్త కూడా వంగాడు. మాత్తమ్మ కాళ్ళు జారాయి. భర్తకు పట్టు తప్పింది. భార్యను వదల్లేదు ఆమె భర్తను వదల్లేదు. బావిలో రాళ్ళు పడ్డట్టు లబోదిబోమని శబ్దం.

మానవ సంబంధాలు లోపించిన దాని పరిణామం కష్టంగా వుంటాయి. భార్యాభర్త పిల్లలు అందరికి ఒకరిపై ఒకరికి ప్రేమ, అప్యాయతలు వుండాలి. అలా ఏది లోపించిన ఇలాంటి పరిణామాలు ఎదురౌతాయి అని గ్రహించవచ్చు.

**బిచ్చం:** శివరామకృష్ణస్వామి తండ్రి పూజారి. తానొక్కడే కొడుకు. నలుగురు తన పిల్లలు కడుపులు చేతపట్టుకొని దేశం మీద పడ్డారు. గూళ్లో పూజలు లేవు. భార్య జ్వరంతో చనిపోయింది. ఉంచవృత్తి తనకు తగిందే. గుడిపాడుపడింది. కూటికి జరగటం లేదు. అయిదేళ్ళ నుంచి క్షామం అన్నం పుట్టటం లేదు. రైతులు పల్లె వదలి పట్నం చేరి బతుకుబండి ఈడుస్తున్నారు. స్వామికి ఊళ్ళో ఏడు దినాల నుండి తిండి లేదు, బిచ్చం లేదు. అన్నం ఆశతో పల్లెకు వచ్చా స్వామి. శివరామకృష్ణస్వామి తిండి దొరకపోవడంతో ఊళ్ళో ఉన్న జనాల మీద శపనార్థాలు పెట్టడం కోసం దోసిళ్ళలోకి దుమ్మెత్తుకొన్నాడు. అటు వస్తున్న పోతురాజు స్వామి తిట్లు విన్నాడు. స్వామి అగు అన్నాడు. దోసిట్ల దుమ్ము ఊరి మీద చల్లితే ఊళ్ళో వారందరు నాశనమైతే నువ్ బతుకుతావా అని అన్నాడు? స్వామి దోసిట్లో దుమ్ము అలాగ్గే వుంది. ఆ దుమ్మును ఊరి మీద చల్లకు నా పంచెలో పడెయ్ అని అంటాడు రాజు. స్వామి శాపం నీకు తగులుతుంది, యేంపర్వాలేదు. ఊరికి శాపం తప్పితే అదే పదేలు. నువ్వు నాశనమైపోతావ్.

నాకేందుంది? తాడాబొంగరమా? పిల్లా జెల్లా లేరు, పెల్లి పెటాకుల్లేవు గోసిగాంగడీ లేవు. యేం ఊడుద్ది ఈడబోయ్! అని అంటాడు. మనిషి శాపానికింత మాత్తె వుంటె పిల్లిశాపానికి ఉట్లు తెగుతాయా అని

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-1, (Jan/Feb/Mar), 2026

అనగా శివరామకృష్ణస్వామి మాట్లాడలేదు. పోతురాజు ఆ దుమ్మును ఎక్కడ పడివేయకుండా తన పంచెలో మఠెటగట్టుకొని తీసుకొనిపోతాడు. ఆ దుమ్మును బావిలో చెరువులో పడివేయడం వలన ఎండకాలంలో నీరు ఆవిరి అయిన తరువాత ఆ దుమ్ము పశువుల మీద పడటం వలన ఆ శాపం వారికి తగులుతుందని ఆ దుమ్ము వలన ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని పోతురాజు ఆ దుమ్మును ముటగట్టుకొని తనతో తీసుకొనిపోతాడు. వీరస్వామి పోతురాజుకి అన్నంపెట్టు! అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నాడు. రాజు మాయిళ్ళ ఊడు తినేదేనా? అని అడగకా తినాచ్చు. అన్నార్తుడికి అన్నం పెట్టడంలో అపచారం లేదు. అన్నానికి అంటులేదు అని అన్నాడు.

ఈ కథ ద్వారా తెలిసింది ఏమిటంటే "నా ఒక కన్ను పోయినా పర్వాలేదు పక్కవాడి రెండు కళ్ళు పోవాలి" అని భావించే వాళ్ళు ఎక్కువయ్యారు. నేటి సమాజంలో అలా ప్రపంచం అంతా వుంటే ప్రపంచం గడవదు కదా! అందుకే కొందరు "అందరూ బాగుండాలి అందులో నేనుండాలి" అని పోతురాజు లాంటి వాళ్ళు ఉన్నారు కాబట్టి నేటికి కొంత సమాజంలో ప్రేమ, అప్యాయత, అనురాగం, సహాయం అనేవి మిగిలివున్నాయి.

**ముగింపు:** మానవసంబంధాల కన్నా డబ్బుకే ప్రాముఖ్యత పెరిగిపోతోంది. మానవ జీవన స్థితిగతులు, రోటి, కపడా, మకాన్ లాంటి అవసరాల వరకు ఉండేవి. ఇప్పుడు విలాసాలకు పెరిగినాయి. ఈ ఎదుగుదల సంతోషించదగ్గ విషయమే. కానీ సంపాదనకు కొలమానం లేదా? దానికి తృప్తి అని ఫుల్‌స్టాప్ లేదా? మన ఆరోగ్యం, మనవ సంబంధ బాంధవ్యాలు అన్ని కోల్పోయి ఒంటరిగా వుండటమే ప్రధాన లక్ష్యంగా మారినాయి. ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే అలాగే ఉన్నాయి.

**ఆధారగ్రంథాలు:**

దళితకథలు - ఆచార్య కొలుకులూరి ఇనాక్.